దామెర: యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ఆత్మకూరు: యోగా వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి

దామెర: యోగాసనాలు వేస్తున్న ఉపాధి కూలీలు

హనుమకొండ చౌరస్తా: వేయిస్తంభాల ఆలయం వద్ద యోగా వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

ఘనంగా యోగా డే

- ఆకట్టుకున్న ఆసనాలు
- జిల్లా వ్యాప్తంగా ఉత్సవాలు

సుబేదారి/ హనుమకొండ చౌరస్తా/ కమలాపూర్/మడికొండ/ ఆత్మకూరు/ దామెర/ హసన్‌పర్తి/ ఐనవోలు/ శాయంపేట, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులు పలు ఆసనాలు వేశారు. హనుమకొండలోని పోలీసు పరేడ్ మైదానంలో సీపీ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్, పోలీస్ అధికారులు, సిబ్బంది యోగా వేడుకల్లో పాల్గొన్నారు. హనుమకొండ వేయిస్తంభాల ఆలయ ప్రాంగణంలో కేంద్ర పురావస్తు శాఖ, ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా డే కార్యక్రమంలో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు. వేయిస్తంభాల ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ, అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా వైద్యశాల అధికారి అప్పయ్య, నాయిని లక్ష్మారెడ్డి, సుగుణాకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కుమార్‌యాదవ్, మాడిశెట్టి సతీష్ ఉన్నారు. కేయూ జాతీయ సేవా పథకం, యోగా సెంటర్ సంయుక్త నిర్వహణలో క్రీడా ప్రాంగణంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రిజిస్ట్రార్ వల్లూరి రాంచంద్రం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, కె.అనితారెడ్డి, యోగా సెంటర్ డైరెక్టర్ ఎస్.జ్యోతి, స్పోర్ట్స్‌బోర్డు కార్యదర్శి వై.వెంకయ్య, యోగా గురువు సంజీవ్ పాల్గొని యోగాసనాలు వేశారు. నిట్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో నిట్ డైరెక్టర్ బిర్యాదర్ సుబుధి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ ప్రొఫెసర్ డి.శ్రీనివాసాచార్య, సీనియర్ స్పోర్ట్స్ ఆఫీసర్ డి.ప్రశాంత్ పాల్గొన్నారు. జేఎన్ఎస్‌లో యోగా వేడుకలు డీవైఎస్‌వో గుగులోతు అశోక్‌కుమార్ నాయక్ ప్రారంభించారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి పాల్గొన్నారు. కమలాపూర్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో యోగా డేలో ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు. కడిపికొండ ప్రైమరీ స్కూల్‌లో నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. యోగాతో ఉపయోగాలను గురించి హెచ్ఎం మంజుల వివరించారు. జమీల బేగం, లింగారావు, రాజు, లవాణ్య, మధు, అరుణ్, లలిత పాల్గొన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ యార్డులో యోగా వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం కామారంలో అమృత్ సరోవర్ వద్ద జరిగిన యోగా ఉత్సవాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, ఈసీ రాము, పంచాయతీ కార్యదర్శులు శ్వేత, లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్స్ సుధాకర్,సురేందర్ పాల్గొన్నారు. దామెర ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సూర్య నమస్కారాలు, ఆసనాలు ప్రదర్శించారు. ఎంఈవో రాజేష్‌కుమార్ పాల్గొన్నారు. దామెర అమృత్ సరోవర్ పని ప్రదేశం వద్ద ఉపాధిహామీ కూలీలు యోగాసనాలు వేశారు. ఏపీవో శారద, టీఏ సురేందర్ పాల్గొన్నారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్‌లోని సుమతిరెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల, కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ యోగా డే వేడుకలు జరిగాయి. విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. సుమతిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ రాజశ్రీరెడ్డి, కిట్స్ ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి, సుదర్శన్, మహేందర్, శ్రీవాణి, ఏవో వేణుగోపాలస్వామి పాల్గొన్నారు. ఐనవోలు జడ్పీ పాఠశాలలో ఎంఈవో పులి ఆనందం పాల్గొని యోగాతో ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. హెచ్ఎం వెంకటేశ్వర్ రావు, బీమళ్ల సారయ్య, మహేందర్‌రెడ్డి, అశోక్, లక్ష్మి, విజయ పాల్గొన్నారు. శాయంపేట మండలంలోని పాఠశాలల్లో పిల్లలు, ఉపాధ్యాయులకు యోగా ట్రైనర్లు యోగా ఆసనాలు వేయించారు. జ్యోతిబా పూలే బాలురలో ఆసనాలు ఆకట్టుకున్నాయి. సోషల్ వెల్ఫేర్‌లో బాలికలు యోగా ఆకారంలో కూర్చొని ప్రదర్శించారు.

శాయంపేట: యోగా ఆంగ్ల అక్షరాల ఆకారంలో ఆసనాలు వేస్తున్న విద్యార్థినులు

శాయంపేట: జ్యోతిబా పూలే విద్యాలయంలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

హనుమకొండ చౌరస్తా: జేఎన్ఎస్‌లో యోగా డే వేడుకల్లో పాల్గొన్న డీవైఎస్‌వో అశోక్‌కుమార్

హసన్‌పర్తి: 'సుమతిరెడ్డి'లో యోగా ఆసనాలు వేస్తున్న అధ్యాపకులు, విద్యార్థినులు

భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు


మాట్లాడుతున్న బాధితులు శ్రీకాంత్, రాజేశ్వరి

వేలేరు, జూన్ 21: వారసత్వంగా వచ్చే భూమిని అధికారులను తప్పుదోవ పట్టించి తూటిక శ్రీనివాస్ అక్రమంగా పట్టా చేసుకున్నాడని తూటిక శ్రీకాంత్ ఆరోపించారు. మండలంలోని శాలపల్లికి చెందిన తూటిక మల్లమ్మకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమారుడు 20 ఏండ్ల క్రితం చనిపోయాడు. మల్లమ్మ పేర 1.22 ఎకరాల భూమి ఉంది. చిన్న కుమారుడైన తూటిక శ్రీనివాస్ అధికారులను తప్పుదోవ పట్టించి ఆమె పేర ఉన్న భూమిని తనపై 20గుంటలు, మిగతాది సోదరిమణులపై పట్టా చేయించాడు. దీనిపై పెద్ద కొడుకు భార్య రాజేశ్వరి, కుమారుడు శ్రీకాంత్ తమకు వారసత్వంగా రావాల్సిన భూమిని పట్టా చేయకుండా శ్రీనివాస్ ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీలో గ్రామపెద్దలు ఇద్దరికీ సమాన భాగాలుగా ఆస్తి పంచుకోవాలని సూచించారు. ఇరువురు అంగీకరించగా తర్వాత శ్రీనివాస్ పట్టా చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని, గ్రామ పెద్దలు కూరపాటి అశోక్ అనే వ్యక్తిపై కూడా తప్పుడు ఆరోపణలు చేస్తున్నట్లు ఆరోపించారు. తమ వాటాకు రావాల్సిన భూమిని తమకు పట్టా చేయాలని కోరారు. కాగా, మల్లమ్మకు తాను ఒక్కడినే కొడుకు అని చెప్పి శ్రీనివాస్ అధికారులను తప్పుదోవ పట్టించి భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నాడని, గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేసిన ఒప్పందాన్ని అంగీకరిస్తూ సంతకం చేశాడని, ఆతర్వాత శ్రీకాంత్‌కు భూమిని పట్టా చేయకుండా, తనపై కక్ష్యపూరితంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని గ్రామ పెద్ద కూరపాటి అశోక్ తెలిపారు.

'కూరపాటి'లో లాప్రోస్కోపీ హెర్నియాపై వర్క్‌షాప్

వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న కూరపాటి రమేశ్

హనుమకొండ చౌరస్తా, జూన్ 21: హనుమకొండలోని కూరపాటి హాస్పిటల్‌లో లాప్రోస్కోపీ హెర్నియా చికిత్సలు అందిస్తున్నట్లు ప్రముఖ సర్జన్ డాక్టర్ కూరపాటి రమేశ్ తెలిపారు. ఐఎంఏ వరంగల్ సెక్రటరీ డాక్టర్ అజిత్ మహమూద్, ప్రముఖ డాక్టర్లు జ్యోతిప్రజ్వాళన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో లాప్రోస్కోపిక్ హెర్నియా శస్త్రచికిత్సల్లో తాజా పద్ధతులు పరిచయం చేయడం, సర్జన్లకు ప్రత్యేక శిక్షణ, లైవ్ సర్జరీ డెమోస్, టాప్ బ్లాక్, మెష్ హెర్నియాప్లాస్టీ, 3డీ మెష్ వినియోగం గురించి వివరించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఐదుగురికి ఉచితంగా ఆపరేషన్ చేసినట్లు తెలిపారు. సామాన్యుడికి అందుబాటులో ల్యాప్రోస్కోపీ హెర్నియా సేవలు అందించాలనే ఉద్దేశంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూరపాటి హాస్పిటల్‌లో జూన్ 30 వరకు ఉచిత హెర్నియా స్క్రీనింగ్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అశోక్‌రెడ్డి, డాక్టర్ సుధాకర్ కల్పగిరి, డాక్టర్ వరుణ్‌బాబు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మల్టీపర్పస్ వర్కర్‌ను తొలగించాలి

ఆత్మకూరు, జూన్ 21: మండలంలోని గూడెప్పాడ్‌లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పొరెడ్డి మల్లారెడ్డిని తొలగించాలని గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి శనివారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. రెండు నెలలుగా విధులకు సక్రమంగా రావడంలేదని పేర్కొన్నారు. ఈమేరకు తీర్మానం చేసి గ్రామ సభలో ప్రత్యేక అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డికి విన్నవించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కేయూ బోధనేతర ఉద్యోగ సంఘాల ఎన్నిక

హనుమకొండ చౌరస్తా, జూన్ 21: కేయూ బోధనేతర ఉద్యోగుల సంఘాల ఎన్నికల ఫలితాలను రిటర్నింగ్ ఆఫీసర్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ శనివారం ప్రకటించారు. నాన్ టీచింగ్ ఉద్యోగుల సంఘాల ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా బీ నవీన్‌కుమార్, వైస్‌ప్రెసిడెంట్‌గా యూనస్ మహమ్మద్, జనరల్ సెక్రటరీగా వీ తిరుపతి, జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్) ఏ.సతీష్‌బాబు, జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్)గా టీ ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ (మహిళ)గా బీకృష్ణవేణి, ట్రెజరర్‌గా టి.దామోదర్ విజయం సాధించినట్లు ప్రకటించారు. వీరికి రెండేళ్ల కాలపరిమితి ఉంటుందని రాజేందర్ వెల్లడించారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్‌గా పీ గుమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా పీ అంకూస్ (ఏకగ్రీవం), జనరల్ సెక్రటరీగా బీ మొగిలి (ఏకగ్రీవం), జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజింగ్)గా మహమద్ వలిపాషా, జాయింట్ సెక్రటరీ (మహిళ)గా జీ మల్లికాంబ (ఏకగ్రీవం), జాయింట్ సెక్రటరీ (రిక్రియేషన్)గా ఎన్ అయిలయ్య, ట్రెజరర్‌గా టీ తిరుమల్ శ్రీనివాస్‌సింగ్ ఎన్నికైనట్లు వెల్లడించారు.

ప్రభుత్వ భూమిని సంరక్షించాలి

శాయంపేట, జూన్ 21: మండలంలోని కాట్రపల్లిలో పేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారుల నుంచి సంరక్షించాలని శనివారం గ్రామస్తులు డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతికి విన్నవించారు. ఈ సందర్భంగా మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు గౌస్, మాజీ సర్పంచ్ మందపెల్లి భాస్కర్ మాట్లాడుతూ 2006లో అప్పటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కోసం కాట్రపల్లి రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 302, 303లో 3.02 ఎకరాలను 92 మందికి కేటాయించి పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. భూమి పంపకాలు చేయకపోవడం, ఎవరిది వారికి హద్దులు పెట్టకపోవడంతో ఇళ్లు నిర్మించుకోలేదని పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న భూమిని కొందరు గుడి కోసం హద్దులు పెట్టుకున్నారని, మరికొందరు కొంత కలుపుకున్నారని, మరొకరు మట్టిపోసి కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ఆ భూమికి హద్దులు పెట్టి కబ్జా కాకుండా కాపాడాలని కోరారు. ఒంటేరు వీరస్వామి, జీడిమట్ల శంకర్, పెరుమాండ్ల చేరాలు, పోలు అశోక్, బొమ్మకంటి శాంతికుమార్, సంగాల మధు, సంగాల రమేశ్, సంగాల ఎలీషా, రేణుకుంట్ల అశోక్, బుచ్చయ్య పాల్గొన్నారు.

సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేయాలి

వరంగల్, జూన్ 21 : పౌరసేవలకు సంబంధించిన సిటిజన్ చార్టర్‌ను పక్కాగా అమలు చేయాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. శనివారం కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్కిల్‌లోని అన్ని విభాగాల చాంబర్లను పరిశీలించారు. అనంతరం ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఆస్తి పన్నుల తీరుపై సమీక్షించారు. ఆర్ఐల పనితీరు, ఫైళ్ల క్లియరెన్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పన్నుల వసూళ్ల పురోగతి ఆశించిన రీతిలో లేదన్నారు. రోజు వారీ పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అదనపు కమిషనర్ జోనా, ఇన్‌చార్జి ఎస్ఈ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ఆర్‌వోలు షహజాదీ బేగం, సూపరింటెండెంట్ హబీబ్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ఆత్మకూరు, జూన్ 21: మండల కేంద్రంలో కంఠమహేశ్వరస్వామి, ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఏరుకొండ రజనీ – రవీందర్‌గౌడ్ దంపతులు రూ.51వేలు విరాళాన్ని గౌడ సంఘం పెద్దలకు శనివారం అందజేశారు. కుల పెద్దలు పొగాకుల రమేశ్‌గౌడ్, పొగాకుల కొమురయ్యగౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్-1 డిపోలో ప్రగతిచక్రం పురస్కారాలు

హనుమకొండ చౌరస్తా, జూన్ 21: వరంగల్–1 డిపోలో శనివారం ప్రగతి చక్రం పురస్కారాలు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్, గ్యారేజ్ సిబ్బందికి డీఎం అర్పిత ప్రశంసాపత్రాలు అందించారు. అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌కుమార్, అసిస్టెంట్ మెకానికల్ ఫోర్‌మెన్ సమద్ పాల్గొన్నారు.

ఖచ్చితత్వంతో నాణ్యత నిర్ధారించాలి

వరంగల్, జూన్ 21 : ఖచ్చితత్వంతో అభివృద్ధి పనుల నాణ్యత నిర్ధారణ చేయాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. శనివారం బాలసముద్రంలోని క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్‌ను ఆమె సందర్శించారు. అక్కడ అభివృద్ధి పనుల నాణ్యత పరిశీలన విధానాన్ని చూశారు. నాణ్యత నిర్ధారణ అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 31వ డివిజన్‌లో గాయత్రినగర్‌లో కొత్త రోడ్డు నిర్మాణం ప్రతిపాదనలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆమె వెంట ఈఈ రవికుమార్, డీఈ కార్తీక్‌రెడ్డి, ఏఈలు ఉన్నారు.

బీసీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి

హనుమకొండ, జూన్ 21: బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు డిమాండ్ చేశారు. బీసీ జాక్ నాయకుడు దారబోయిన సతీష్ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద బీసీల సత్యాగ్రహ దీక్షనుద్దేశించి ఆయన మాట్లాడారు. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చి బీసీ విద్యార్థులను మోసం చేస్తోందని విమర్శించారు. ఎంసెట్‌లో రూ.10వేల కంటే ఎక్కువ ర్యాంకు వచ్చిన బీసీ విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు పూర్తిగా కాకుండా రూ.35వేలు మాత్రమే చెల్లించటంతో ఆర్థికభారమై ప్రొఫెషనల్ సాంకేతిక విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. బీసీ నాయకులు నూతనకంటి ఆనందం, పాలడుగుల సురేందర్, ఎర్రబొజ్జు రమేశ్ మాట్లాడారు. చిన్నాల యశ్వంత్ యాదవ్, బండి డేనియల్, నేదునూరి రాజమౌళి, బుట్టి శ్యామ్‌యాదవ్, దారా జనార్దన్, ఆకారపు మోహన్, కేడల ప్రసాద్ పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ ఎయిర్‌పోర్ట్‌గా ప్రకటించాలి

జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 21: మామునూర్ ఎయిర్‌పోర్ట్‌ను ఆచార్య జయశంకర్ ఎయిర్‌పోర్ట్‌గా ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం డిమాండ్ చేసింది. తెలంగాణ సిద్ధంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ 14వ వర్ధంతిని హనుమకొండ నగరంలోని శ్రీకామాక్షి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహిళా సంక్షేమ పరపతి సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షురాలు గుగ్గిళ్ల శశిరేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బలంగా చాటిన ఆచార్య జయశంకర్ సార్‌ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. శ్రీకామాక్షి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మహిళా సంక్షేమ పరపతి సంఘం సంస్థ ప్రధాన కార్యదర్శి రుద్రోజు భవానీ, కోశాధికారి నీలోజు అరుణ, సహాయ కార్యదర్శి పెండోట రమాదేవి, సంస్థ ఉపాధ్యక్షురాలు కర్ణకంటి భారతి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ఉపాధ్యక్షులు వీణవంక సదానందం, పెండోట సురేష్‌కుమార్ పాల్గొని నివాళులర్పించారు.

'తెలంగాణ ప్రజల స్ఫూర్తి ప్రదాత జయశంకర్'

హనుమకొండ చౌరస్తా/ఆత్మకూరు: తెలంగాణ ప్రజల స్ఫూర్తి ప్రదాత జయశంకర్ అని కేయూ పరీక్షల నియంత్రణాధికారి కట్ల రాజేందర్ అన్నారు. బీసీ సెల్ కార్యాలయంలో జయశంకర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, సోషియాలజీ విభాగాధిపతి ఎం.స్వర్ణలత, వసతిగృహాల అడిషనల్ డైరెక్టర్ సుజాత, సెరికల్చర్ విభాగపాఠ్యప్రణాళిక అధ్యక్షురాలు సుజాత పాల్గొన్నారు. కాగా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో జయశంకర్ సార్ స్వగ్రామంలో వర్ధంతి శనివారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ముద్దం కృష్ణంరాజు ఆధ్వర్యంలో జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ గోపు మల్లికార్జున్, మాజీ సర్పంచ్ విజయహంసాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కావ్య, చిత్రంలో మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

హనుమకొండ చౌరస్తా, జూన్ 21: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) చైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో దిశ సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ వ్యవసాయానికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను వివరించగా వరంగల్ ఎంపీ మాట్లాడుతూ రైతుభరోసా పథకంతోపాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. డీఎంహెచ్‌వో అప్పయ్య వైద్యఆరోగ్యశాఖ అంశాలు సంబంధించి వివరాలను వెల్లడించగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల వినియోగించుకుంటున్నవారి సంఖ్య ఎంత అనేది గుర్తించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధించిన వివరాలను వివరించగా ఎంపీ స్పందిస్తూ 'బేటీ బచావో బేటీ పడావో' కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కలెక్టర్ స్నేహా శబరీష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

హనుమకొండ చౌరస్తా: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరగాలని కలెక్టర్ స్నేహా శబరీష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు, రవాణా సదుపాయం, గురుకుల కళాశాలల్లో వసతుల కల్పనపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతి చదివిన విద్యార్థులు ఏయే కళాశాలల్లో చేరారనే వివరాలను వారంరోజుల్లో నివేదికను అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్, ఎస్సీ వెల్ఫేర్ డీడీ నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ప్రేమకళ, బీసీ వెల్ఫేర్ డీడీ లక్ష్మణ్, ఆర్టీసీ ఆర్ఎం ధరమ్‌సింగ్ పాల్గొన్నారు.

భద్రకాళీ ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆలయ నూతన ధర్మకర్తలు, చిత్రంలో ఎమ్మెల్యే

వరంగల్, జూన్ 21 : వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. చైర్మన్‌గా డాక్టర్ బీ శివసుబ్రమణ్యం, ధర్మకర్తలుగా తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్‌కుమార్‌రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగు ఆంజనేయులు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాసరావు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా పార్నంది నర్సింహమూర్తితో ఆలయ ఈవో శేషభారతి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ పదవిలో ఏడాది కాలం పాటు కొనసాగనున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి ఆలయ సంప్రదాయాలు, ఆచారాలకు భంగం కలగకుండా, రాజకీయాలు ముడిపెట్టకుండా వ్యవహరించాలన్నారు. ఆలయ ప్రధాన అర్చకుడు శేషు, స్థానిక కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, ఈవీ శ్రీనివాస్ పాల్గొన్నారు. కాగా, భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేకుండా అమ్మవారికి బంగారు బోనం సమర్పించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బంగారు బోనం సమర్పించడం తాత్కాలికంగా కాకుండా పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయ ఈవో శేషుభారతితో ఆమె వాగ్వాదానికి దిగారు.

24న డీసీసీబీ మహాజనసభ

హనుమకొండ, జూన్ 21: ఈ నెల 24న హనుమకొండ నక్కలగుట్టలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) మహా జనసభ నిర్వహించనున్నట్లు ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎండీ వజీర్ సుల్తాన్ తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు డీసీసీబీ అధ్యక్షుడు మార్నేని రవీందర్‌రావు అధ్యక్షతన జరుగుతుందని పేర్కొన్నారు.

కవి, రచయిత రంగారావు మృతి

పోచమ్మమైదాన్, జూన్ 21: ప్రముఖ కవి, రచయిత, సాహితీవేత్త, ప్రొఫెసర్ మాదిరాజు రంగారావు శనివారం